## క్లుప్తంగా

### సారా ఊట ధ్వంసం



సారాఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు

**రామకుప్పం:** మండలంలోని అడ్డగట్టుతండా, కర్నాలకుంట తండా అటవీ పరిధిలో ఆదివారం రామకుప్పం పోలీసులు నిర్వహించిన దాడుల్లో 500 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. సారా ఊటతోపాటు పరికరాలను ధ్వంసం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ధ్వంసం చేసిన సారాఊట విలువ రూ.42,500 ఉంటుందని అన్నారు. దాడుల్లో రామకుప్పం పోలీసులు పాల్గొన్నారు.

### వాహనాల తనిఖీ ముమ్మరం



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ, కేంద్ర బలగాలు

**పలమనేరు:** ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని గుడియాత్తం రోడ్డులో కేంద్రబలగాలతో కలసి స్థానిక సీఐ చంద్రశేఖర్ ఆదివారం వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేయడానికి సరిహద్దులోని దొమ్మర పాపమ్మ గుడి వద్ద ప్రత్యేక చెక్‌పోస్టు ఏర్పాటు చేశామన్నారు.

### రాళ్లగంగమాంబ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



ముస్తాబైన ఆలయం

**గుడుపల్లె:** మండలంలోని రాళ్లగంగమాంబ ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు సోమవారం కల్యాణోత్సవం, 23న రథోత్సవం, 24న అశ్వవాహనం, 25న నంది వాహనంపై అమ్మవారి ఊరేగింపు, 26న గజవాహనం, 27న హంసవాహనం, 28న శేషవాహనం, 29న పుష్పపల్లకి, 30న పచ్చిగెరిగ, అగ్నిగుండం, మే 1న వసంతోత్సవం, 2న మహామంగళారతి, 3న అమ్మవారి దీపారాధన పొంగళ్లతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

### ప్రశాంతంగా మోడల్ స్కూల్ పరీక్షలు

**రొంపిచెర్ల:** రొంపిచెర్ల మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో 138 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, అయితే పరీక్షకు 102 మంది మాత్రమే హాజరయ్యారని ప్రిన్సిపల్ సరళ తెలిపారు. త్వరలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేస్తామని ఆమె చెప్పారు. పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు పాఠశాలలో అడ్మిషన్లు ఇవ్వనున్నట్టు తెలియజేశారు.

### బ్రాహ్మణులపై దాడి శోచనీయం

**పుంగనూరు:** బ్రాహ్మణులపై దాడులు చేయడం శోచనీయమని బ్రాహ్మణ సంఘ కార్యదర్శి రామమూర్తి ఖండించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో పెండ్లిపందిరిలో బ్రాహ్మణులపై దాడి చేసి అవమానించిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని, బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘ నాయకులు బాబు, శివకుమార్, పవన్‌కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### నగదు సీజ్

**రొంపిచెర్ల :** మండలంలోని బండకిందపల్లె పంచాయతీ మట్లోళ్లపల్లె వద్ద ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా తిరుపతి నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న రూ.77.5వేల నగదు పట్టుబడినట్లు ఎస్ఐ సుకుమార్ తెలిపారు. కేవీపల్లె మండలం సాకమాకుల వడ్డిపల్లెకు చెందిన ఆవులకుంట కొండయ్య నుంచి నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నగదుకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేశామని వెల్లడించారు. తనిఖీలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్-2 అధికారి ఎన్.వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

### బీ-ఫారమా..వడదెబ్బా!?

**ఈ** ఎండల్లో చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేసే వారిని విజయవాడకు రమ్మన్నాడంట... వాళ్లెవరూ ఇండ్లకాడ లేరు. యాడబోయిండారని అడిగితే బీఫారాలు తెచ్చుకుండేకి పోయిండారంటా! ఈళ్లంతా ఆడబోయి ఏం పొడిచేది? ఈడ ప్రచారాలు చేయకుండా ఆటికి పోయిండారు. జగన్ పార్టీ వాళ్లు మాత్రం ఇండ్లకాడ, వాళ్లకు దగ్గర ఊర్లకాడే ఇస్తాండారంట కదా! ఇట్లా ఉంటే ఖర్చే లేదు... ఈ ఎండలకు విజయవాడకుబోయి వడదెబ్బ కొట్టించుకునేకన్నా ఈడ ఉండేదే మేలు కదాబ్బా!? ఇదీ ఆదివారం పట్టణంలోని టీ హోటళ్లు, ఎంబీటీ రోడ్డులో కారు స్టాండ్ల వద్ద జనం టీడీపీ బీ-ఫారాల మీద ఆసక్తిగా చర్చించుకోవడం కనిపించింది.

– పుంగనూరు

# మాకు ఆ పచ్చ పార్టీ వద్దు

- మమ్మల్ని పక్కదోవ పట్టిచ్చినారు
- మేం టీడీపీ అయినా పథకాలన్నీ అందాయి
- మేమంతా జగనన్నతోనే ఉంటాం
- నెల్లిపట్ల పంచాయతీలో 200 కుటుంబాల స్పష్టీకరణ
- ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిక



నెల్లిపట్లలో ఎమ్మెల్యే, గ్రామస్తుల ర్యాలీ

**పలమనేరు:** ''అయ్యో సామీ..! వీళ్ల మాట్లు.. వాళ్ల మాట్లు విని మేమంతా అమరన్న పక్కకుపోతిమి.. ఇంట్లో ఆడోళ్లక్కూడా చెప్పకుండా మొన్నీ మధ్య టీడీపీ కండువాలను కప్పుకుంటిమి.. ఆ పొద్దు నుంచి ఇండ్లల్లో ఆడోళ్లతో ఒకటే రంపు పడలేకపోతాండాం..వాళ్లు చెప్పేదీ కరెక్టే కదా!? ఐదేళ్ల నుంచీ జగనన్న మాలాంటోళ్లకు ఎంతో మేలు చేశా.. కరోనా అప్పుడు మా పాణాలు కాపాడా.. అలాంటోళ్ల ఉప్పుతిని ఇప్పుడు పార్టీ ఎట్లా మారతావు? అనే మాటకు మాకాడ జవాబు లేకపోయా... అందుకేబ్బా.. మా పంచాయతీ వాళ్లంతా చేరి, మాట్లాడుకున్నాం.. జగనన్న పార్టీలోనే ఉండాలని తీర్మానించుకుంటిమి.'' ఇదీ పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లె మండలం అటవీ సమీప పంచాయతీ నెల్లిపట్లకు చెందిన మనసులోంచి వచ్చిన మాటలు. నెల్లిపట్ల పంచాయతీ కేంద్రంతోపాటు తిమ్మయ్యగారిపల్లె, ఓటేరుపాళెం, నల్లగుట్లపల్లె, కక్కనూరు, దళితవాడలకు చెందిన 200 కుటుంబాలు స్వచ్ఛందంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్ప, రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్పల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిలో 50 కుటుంబాలు ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరినవి కాగా, మిగిలిన 150 కుటుంబాలు పక్కా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరినవే కావడం గమనార్హం.

వారికి సాదరంగా పార్టీ కండువాలు కప్పి పార్టీ నాయకులు ఆహ్వానించారు. వారి మాటల్లోనే.. ''మేము ముందునుంచి టీడీపీలోనే ఉంటిమి. సైకిల్‌కే అప్పుడు ఓటేస్తిమి. కానీ వైఎస్సార్ పార్టీ గెలిచినాక ఇక మా పనులు జరగవేమో అనుకుంటిమి. ఇంతలో కరోనా వచ్చింది. ఆస్పత్రి ఏఎన్ఎంలు, వలంటీర్లు, మా ఊరి ఆశాలు మా ఇండ్లకాడికొచ్చి మా పాణాలు కాపాడినారు. మేం టీడీపీ వోళ్లమైనా అన్ని పథకాలు మా ఇంటికి వస్తాండాయి. మా ఇంట్లో ఆడోళ్లంతా సంతోషంగా ఉన్నారు. వీళ్లు వాళ్లూ వచ్చి మా తలలు తిన్నారు. ఎన్నికల్లో వచ్చేది టీడీపీనే అని ఊదరగొట్టినారు. ఇప్పుడిచ్చిన పథకాలకంటే డబుల్‌గా ఇస్తాయని ఏమార్చినారు.. వాళ్లమాట నమ్మి మొన్న అమరన్న వస్తే ఆ పార్టీలో చేరాం. అప్పటి నుంచీ మా ఇండ్లల్లో ఆడోళ్ల మాతో ఒకటే రంపు. జగనన్న ఇంత మేలు చేసినాక మళ్లీ ఆ పార్టీలోకి ఎట్లాబోతారని సతాయించినారు.. అందుకే మేమంతా ఓ నిర్ణయానికొచ్చి మేలు చేసినోళ్లకు మోసం చేయకూడదనుకున్నాం.. ఇప్పుడు వైఎస్సార్‌సీపీలో సొంతంగా వచ్చి చేరాం.. సంతోషంగా ఉంది సామీ'' అని అందరి సమక్షంలో చెప్పడంతో ఆ కరతాళధ్వనులతో మార్మోగింది.



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ



వైఎస్సార్‌సీపీలో చేరిక కుటుంబాలతో ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు

# ఏం సెప్పితివి అమరన్నా!

- పోలీసు కేసులంటే చాలా భయమట!
- అయినా 24 క్రిమినల్ కేసులు
- గత ఎన్నికలప్పుడు ఆస్తి రూ.5.70 కోట్లు
- ఇప్పటి ఆస్తులు రూ.28.87 కోట్లు
- ఐదేళ్లలో భారీగా పెరిగిన ఆస్తులు, ఆదాయాలు
- భార్య పేరిట పలు కంపెనీలు
- అఫిడవిట్ సాక్షిగా మాజీ మంత్రి అమరనాథరెడ్డి వెల్లడి



మాజీమంత్రి అమరనాథ్ రెడ్డి

**పలమనేరు:** ''మా నాన్నగారు నాకు ఏం చెప్పారంటే.. ఎప్పుడుగానీ పోలీసు కేసుల్లో తలదూర్చద్దురా అన్నారు.. అందుకే నేను పోలీసులకు, కేసులకు చాలా దూరంగా ఉంటా'' ఇవి తరచూ మీటింగుల్లో మాజీ మంత్రి అమరనాథరెడ్డి చెప్పే మాటలు. అది విన్నోళ్లు అబ్బా..అమరన్న చానా మంచోడబ్బా.. అనుకునేవాళ్లు. కానీ నామినేషన్ దాఖలు సందర్భంగా ఆయన ఇచ్చిన సమర్పించిన అఫిడవిట్‌లో ఇచ్చిన వివరాలు చూస్తే..మొత్తం 24 కేసుల్లో ఆయన నిందితుడిగా ఉన్నారు. అలాగే గత ఎన్నికల నాటికి ఆయనకున్న ఆస్తిపాస్తులు రూ.5.70 కోట్లుకాగా, ఇప్పుడు ఆస్తి విలువ రూ.28.87 కోట్లుగా పేర్కొన్నారు. అలాగే ఆయన సతీమణి రేణుకారెడ్డికి సైతం ఆస్తులు పెరిగాయి.

**ఎక్కడెక్కడ కేసులంటే..**

ముదివేడు, ములకలచెరువు, పలమనేరు, బంగారుపాళెం, నరహరిపేట తిరుచానూరు , చిత్తూరు-2 టౌన్, పూతలపట్టు, బైరెడ్డిపల్లె, గుడుపల్లె, కుప్పం, తాడేపల్లె, రాళ్లబూదుగూరు, వీ.కోట, చిత్తూరు-1టౌన్, అనంతపూర్ జిల్లా డీ.హీరేలాల్ పీఎస్‌లలో మొత్తం 24 క్రిమినల్ కేసులున్నాయి.

**మంత్రి అయ్యాక భారీగా పెరిగిన ఆస్తులు**

వైఎస్సార్‌సీపీలో ఎమ్మెల్యేగా గెలిచిన అమరనాథరెడ్డి ఆపై టీడీపీలో చేరడం చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కట్టబెట్టారు. 18 నెలలు పరిశ్రమలశాఖ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో ఆయన చర, స్థిరాస్తులు రూ.5.70 కోట్లు కాగా అప్పు రూ.2.42 కోట్లుగా చూపారు. కానీ ఈ ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన చర, స్థిరాస్తులు కలిపి రూ.28.87 కోట్లు, అప్పులు రూ.11.72 కోట్లుగా, అలాగే ఆయన సతీమణి రేణుకారెడ్డికి ఈ ఐదేళ్లలో చర, స్థిరాస్తులు రూ.1.82 కోట్లు కాగా, అప్పు రూ.71.25 లక్షలుగా పేర్కొన్నారు.

**భార్య పేరిటే పలు కంపెనీలు**

తన భార్య రేణుకారెడ్డి రెడ్డి పేరిట మాజీ మంత్రి తాపసీ గ్రానైట్స్, తాపసీ షెల్టర్స్, తాపసీ ప్రాజెక్ట్స్, తాపసీ ప్రాపర్టీస్, ఎన్‌పీఆర్ అండ్‌కో తదితర కంపెనీలున్నట్టు చూపారు. ఇన్ని కంపెనీలున్నా ఆమెకు మాత్రం ఆస్తులు, అప్పుల్లో తేడా కొట్టొచ్చినట్టు కనిపించడం గమనార్హం! అఫిడవిట్‌లో మాత్రం తన కుమారుడి ఆస్తిపాస్తులను ఆయన ప్రస్తావించలేదు. ఏదేమైనప్పటికీ మాజీమంత్రి ఆస్తులు, పరిశ్రమలపై ఇప్పుడు జనంలో ఏం సెప్పివితివి అమరన్నా అంటూ 'అఫిడవిట్' పరంగా చర్చ మొదలైంది.

## చంద్రమౌళి ఆశయాలను సాకారం చేద్దాం



వలంటీర్‌ను అభినందిస్తున్న పద్మజ

**శాంతిపురం:** దివంగత వైఎస్సార్‌సీపీ నేత చంద్రమౌళి ఆశయాలను సాకారం చేయడానికి ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని తన తల్లి పద్మజ కోరారు. ఆదివారం ఆమె రాళ్లబూదుగూరులో ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల రాజీనామా చేసిన వలంటీర్ గోరీమా నిఖాలో పాల్గొని ఆశీర్వదించారు. మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, మండల కో-ఆప్షన్ సభ్యుడు నిసార్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ రమేష్ పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీకి భారీ మెజారిటీ ఇవ్వండి



ఓటర్లను అభ్యర్థిస్తున్న పావనీగౌడ, నాయకులు

**–ఎన్నికల ప్రచారంతో ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ**

**వి.కోట:** జగనన్న ఆదర్శవంతమైన సంక్షేమ పాలన అందిస్తున్నారని, ఈ పాలన ఇలాగే కొనసాగాలంటే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అధిక మెజారిటీతో పట్టం కట్టాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ కోరారు. ఆదివారం మండలంలోని పాముగానిపల్లె పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన భర్త ఎమ్మెల్యే వెంకటేగౌడను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను మరోసారి గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ నాయకుల తప్పుడు హామీలను నమ్మి మోసపోరాదని,. కళ్ల ముందు అభివృద్ధిని చేసి చూపించిన ఎమ్మెల్యే వెంకటేగౌడను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, శాలిని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వీసీఏ గౌస్, మండల కన్వీనర్ బాల గురునాథ్, నాయకులు ప్రతాప్ రెడ్డి ,ఆంజనేయులు, దామోదరం, సుధాకర్‌రెడ్డి, భూపతి, లతీఫ్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది టన్నుల కూరగాయలు వితరణ

**–కోలారు ఎమ్మెల్యే మంజునాథ్ సమర్పణ**

**పలమనేరు:** కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహోత్సవాల్లో భక్తులకు అన్నదానం నిమిత్తం కర్ణాటక రాష్ట్రం కోలారు ఎమ్మెల్యే మంజునాథ పదిటన్నుల కూరగాయలను ఆదివారం ప్రత్యేక వాహనంలో ఒంటిమిట్టకు పంపారు. తనకు ప్రేరణ కల్పించిన పలమనేరు శ్రీవారి సేవకుల కోరిక మేరకు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో అన్నప్రసాదాలకు తాను భాగస్వామిని కావడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక శ్రీవారి భక్తులు కాప్పల్లి రవీంద్రారెడ్డి కోలారు ఎమ్మెల్యేకు శ్రీవారి ప్రసాదాలను అందజేసి సన్మానించారు.



కోలారు ఎమ్మెల్యే మంజునాథను సన్మానిస్తున్న శ్రీవారి సేవకులు రవీంద్రారెడ్డి

### మహిళలంతా జగనన్న వైపే..

**పలమనేరు:** గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో మహిళలకు మేలు కలగడంతోపాటు సముచిత స్థానం కల్పించారని, అందుకే వచ్చే ఎన్నికల్లో మహిళలు జగనన్నకు అండ గా ఉంటామని ఇటీవల వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగంలో పదవులు పొందిన స్థానిక నాయకురాళ్లు ఉష, గౌరమ్మ, నాజియా తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడను వారు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



ఎమ్మెల్యే వెంకటేగౌడను కలిసిన వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా నాయకురాళ్లు

# వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం



చౌడేపల్లె: ఓదులపేటలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు





కంగుందిలో నేతల ప్రచారం

**పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిలను గెలిపించాలని నేతల అభ్యర్థన**

**పుంగనూరు:** పట్టణంలోని రాగానిపల్లె రోడ్డు, బిలాల్ మసీదువీధి ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఎస్వీటి సోము ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని, రెండవసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని చేసుకోవాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. అలాగే కోనేటిపాళ్యెం, హైస్కూల్‌వీధి ప్రాంతాలలో పీఆర్ఆర్ వారియర్స్ డాక్టర్ శివ, డాక్టర్ శరత్, సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, త్రిమూర్తిరెడ్డి, ఆవుల హరిప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, పిఎల్ శ్రీధర్, కృష్ణప్ప, శ్రీనివాసులు, నానబాల గణేష్, రెడ్డెప్ప, ఆర్‌కె రామకృష్ణ, డాక్టర్ రమణరావు, బిటి.అతావుల్లా ,రామచంద్ర, యూ బీ కాంపౌండు, రహమత్ నగర్‌లో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము , కౌన్సిలర్ సాజిదాబేగం కరపత్ర ప్రచారం చేశారు. కార్యక్రమాలలో ముల్లంగి విజయకుమార్, భాస్కర్‌జెట్టి, తుంగ చంద్రశేఖర్, మునిరాజ, ఉమాదేవి, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

**చౌడేపల్లె మండలంలో..**

**చౌడేపల్లె:** చారాల పంచాయతీ ఓదులపేట, ఎరికిలపల్లె, జంగాలపల్లెలో ఆదివారం జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు ఎన్నికల ప్రచారం చేశారు. నేతలు రమణారెడ్డి, రాధారెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, వెంకటరమణ, ప్రమోద్‌రెడ్డి, సుబ్రమణ్యం, శ్రీనాథరెడ్డి, రవి, పెద్దరెడ్డెప్ప, శీనప్ప, జీవన్‌ప్రకాష్, ముస్తాఫా పాల్గొన్నారు. అలాగే పందిళ్లపల్లె పంచాయతీలో వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు యోగానంద, శ్రీరాములరెడ్డి, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గిరినాథ్‌రెడ్డి, జగదీష్, అంజనీకుమార్‌రెడ్డి, రెడ్డెప్ప ప్రచారం చేశారు.

**అమ్మగారిపల్లె పంచాయతీలో..**

**సదుం:** ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఎన్నికల్లో గెలిపించాలని మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ కోరారు. అమ్మగారిపల్లె పంచాయతీలో ఆదివారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ విజయలక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పులిచెర్ల మండలంలో..**

**పులిచెర్ల(కల్లూరు):** కల్లూరులోని తలారివాండ్లపల్లె, దిగువవీధిలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్ షుకూర్, ఎంపీటీసీ రెడ్డి అహమ్మద్, నాయకులు షౌకత్ అలీ, విజయకుమార్, మహమ్మద్ రఫీ, షారూక్, రూపేష్, అల్తాఫ్, నజీర్, ఫయాజ్, చైతు, నాగరాజ, షాజహాన్, నిషార్, అమీన్, బావాజీ, ఖాదర్, అస్లామ్ పాల్గొన్నారు.

**దిగువ పోకలవారిపల్లెలో..**

దిగువపోకలవారిపల్లెలో టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు శాసన సభ్యులుగా పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీగా మిధున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోకల చంద్ర, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు నాగిరెడ్డి జనార్ధన్, పోకల గంగయ్య, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరులో ప్రచారం నిర్వహిస్తున్న పీఆర్ఆర్ వారియర్స్ శరత్, సుధాకర్‌రెడ్డి, అతావుల్లా



రాగానిపల్లె రోడ్డులో ప్రచారం చేస్తున్న చైర్మన్



యూబీ కాంపౌండులో ప్రచారం చేస్తున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము



చౌడేపల్లె: పందిళ్లపల్లెలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ



పులిచెర్ల: కల్లూరులో ప్రచారం చేస్తున్న నాయకులు



పులిచెర్ల: దిగువపోకలవారిపల్లెలో ప్రచారం చేస్తున్న పోకల



సదుం: ప్రచారం చేస్తున్న ఇందిరమ్మ

### కుప్పంలో..

**కుప్పంరూరల్:** మండలంలోని కంగుంది, కంగుంది బీసీకాలనీ, ముత్యాలపురం గ్రామాల్లో ఆదివారం రాష్ట్ర వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత ప్రచారం నిర్వహించారు. ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వై ఎస్సార్‌సీపీ కరపత్రాలను అందజేసి ఎంపీగా రెడ్డెప్పను, ఎమ్మెల్యేగా భరత్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. నేతలు కుమార్, వెంకటరామయ్య, శీను పాల్గొన్నారు.

**మైనారిటీ నేతల ప్రచారం**

**రామకుప్పం:** కుప్పం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మైనారిటీ అధ్యక్షుడు, మండల కో-ఆప్షన్ సభ్యుడు బరకతుల్లా ఆధ్వర్యంలో ఆదివారం చెల్దిగానిపల్లి, కొంగనపల్లి, వర్దికుప్పం, రాజుపేట, ముద్దనపల్లి గ్రామాల్లో స్థానిక నేతలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఎన్నికల్లో కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు రాజా, ఆనంద్, సికిందర్, నేతలు అరవింద్, ప్రభాకర్‌రెడ్డి, సుగుణప్ప, మురుగ, మైనారిటీ నేతలు జబీవుల్లా, ఏజస్, అబ్దుల్, నయాజ్, టిప్పు, గని పాల్గొన్నారు.

**శాంతిపురంలో...**

**శాంతిపురం:** మఠంలో ఆదివారం రాత్రి వైఎస్సార్ సీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కుప్పం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, సర్పంచ్ మురళి, ఎంపీటీసీ సభ్యుడు చంద్రప్ప, వార్డు సభ్యులు ఆర్.సుబ్రమణ్యం, ఎస్.సుబ్రమణ్యం, రమణప్ప పాల్గొన్నారు.

**గుడుపల్లెలో..**

**గుడుపల్లె:** మండలంలోని కోడిగానిపల్లె, పొగరుపల్లె, కంచిబందార్లపల్లెలో ఆదివారం మాజీ జెడ్పీ చైర్మన్ సుబ్రమణ్యంరెడ్డి, రెస్కో చైర్మన్ సెంథిల్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేఆర్‌జే భరత్‌ను, ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



రామకుప్పం: ప్రచారంలో మైనారిటీ నేతలు



మఠంలో నేతల ప్రచారం